క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

గంగాధర: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని శుక్రవారం ప్రభుత్వం ఆవిష్కరించనుందని పేర్కొన్నారు. అంబేడ్కర్ న్యాయశాఖ మంత్రిగా ఉన్నపుడు మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇచ్చే వారని, తనను కలవడానికి వచ్చేవారికి ఒక మొక్క నాటాలని సూచించే వారని తెలిపారు. అంబేడ్కర్ స్ఫూర్తిగా నియోజకవర్గంలోని ప్రజలు మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి



మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో స్వాతి

గన్నేరువరం: హరితహారంలో నాటిన ప్రతీ మొక్కను కాపాడాలని ఎంపీడీవో స్వాతి అన్నారు. మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో ఉపాధి హామీ ఏపీవో శోభారాణి, ఇరిగేషన్ అధికారి జగదీశ్‌తో కలిసి మొక్కలను పరిశీలించారు. వేసవిలో మొక్కలకు గ్రామ పంచాయతీ ట్యాంకర్ ద్వారా నీరు అందించాలని, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటించాలని పంచాయతీ కార్యదర్శి జయశంకర్‌రెడ్డి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ హన్మాండ్ల యాదగిరి, మేట్లు లక్ష్మణ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేను విమర్శించొద్దు'



మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి, వెంకన్న

గన్నేరువరం: తెలంగాణ ఉద్యమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాలుకు గజ్జగట్టి అందరినీ ఏకం చేశారని జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న అన్నారు. గన్నేరువరంలో గురువారం మాట్లాడారు. మండలంలో రూ.10 కోట్లతో సీసీరోడ్లు, 60 కమ్యూనిటీ భవనాలతో పాటు వివిధ అభివృద్ధి పథకాలకు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణకు లేదన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి ఎంపీ బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారని, గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బ్రిడ్జి ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. కవ్వంపల్లి అనురాధ మర్యాదపూర్వకంగా మాట్లాడాలన్నారు. అవినీతి రహిత పాలన అందిస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. సభలకు పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకునే సంస్కృతి బీఆర్ఎస్‌ది కాదన్నారు. మానకొండూరు నియోజకవర్గ మహిళలకు కవ్వంపల్లి దంపతులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆర్ఎస్ఎస్ జిల్లా, మండల కోఆర్డినేటర్లు గూడెల్లి తిరుపతి, బద్దం తిరుపతిరెడ్డి, ఎంపిటిసి, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

గన్నేరువరం: మండలంలోని మాదాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్మరి సంపత్, మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంపతి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా సుంకర అశోక్, ఉపాధ్యక్షులుగా కుమ్మరి అశోక్, పోచమాలు, కోశాధికారిగా సురేశ్ కార్యదర్శులుగా ఎన్.సుధాకర్, భూంపెల్లి బాలయ్య, కుమ్మరి ఎల్లయ్య రా జయ్య, నౌండ్ల చంద్రయ్య, పేరెజి రాములు,సంపతి శ్రీనివాస, మాదరి అంజయ్య, శేఖర్, స్వామి నియామకమయ్యారు. ఈ కార్యక్రమంలో మాన్వాడ జోషి, తదితరులు పాల్గొన్నారు.

తాలు తిప్పలు..

- వరిలో 20 నుంచి 30 శాతం తాలు
- పంట దిగుబడిపై ప్రభావం
- పెట్టుబడితో సర్దిపెట్టుకోవాల్సిందే
- మందులు పిచికారీ చేసినా శూన్యం
- నిరాశలో అన్నదాతలు

రామడుగు: మండలంలో వరికోతలు ప్రారంభమయ్యాయి. గత వానాకాలంలో అధిక వర్షాలతో వరిపంట దిగుబడి భారీగా తగ్గిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లింది. కనీసం యాసంగిలోనైనా ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుందని ఆశించిన అన్నదాతలకు మళ్లీ నిరాశే ఎదురైంది. ధాన్యంలో దాదాపు 20 నుంచి 30 శాతం తాలు కంకులు వస్తుండటంతో ఆశించిన దిగుబడి రాదని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని 23 గ్రామాల్లో యాసంగిలో రైతులు 16,158 ఎకరాల్లో వరి, 330 ఎకరాల్లో మొక్కజొన్న, 11 ఎకరాలల్లో వేరుశెనగ, 8 ఎకరాల్లో రైతులు సాగు చేశారు.

ముందస్తుసాగు సంబరం మాత్రమే

యాసంగిలో అకాల వర్షాలు, తెగుళ్లు, వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం తదితర కారణాలతో ధాన్యంలో భారీగా తాలు ప్రత్యక్షమవుతోంది. దీంతో అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది. సాగుకు పుష్కలంగా నీరు ఉన్నాచాలా మంది డిసెంబర్‌లో ముందస్తుగా వరిసాగు చేశారు. రైతులకు ముందస్తుగా సాగు చేసినా సంబరం మాత్రమే మిగిలిపోయింది. ముందస్తుగా నాటు వేసిన వరి ధాన్యంలో దాదాపు 50 శాతం తాలు కంకులు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు.

మందులు పిచికారీ చేసినా..

తాలును రైతులు గమనించి నాలుగు నుంచి ఐదు సార్లు పలు రకాల క్రిమిసంహారక మ ందులు పిచికారీ చేసినప్పటికీ ఫలితం శూన్యం.ఇక చేసేది లేక అన్నదాతలు ఆవేదన చెందుతు న్నారు. యాసంగిలో వరి పంటపై వాతావరణ పరిస్థితులు పగబట్టింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించక, దీనికి తోడుగా అకాల వర్షాలతో పంటకు భారీగా నష్టం వాటిల్లింది. దీనికి తోడు దోమపోటు కూడా వస్తుందని రైతులు తెలిపారు. ఎకరాకు 30 క్వింటాళ్ల దిగుబడి వస్తదని రైతులు ఆశించారు. కానీ తాలు ఎక్కువ వస్తుండటంతో ఎకరాకు 24 క్వింటాళ్లలోపే దిగుబడి వచ్చే పరిస్థితి ఉందని అంటున్నారు.



కోనరావుపేటలోని ఓ రైతు వరి పొలంలో తాలు కంకులు

రూ.20 వేలకుపైగా ఖర్చు



నాలుగు ఎకరాల్లోని వరిలో ఊస (తాలు కంకులు) తిరుగుతుందని నాలుగు సార్లు క్రిమిసంహారక మందులు పిచికారీ చేశాం. దాదాపు రూ.20 వేలకుపైగా ఖర్చు పెట్టినాం.

– ముత్త శేఖర్, రైతు, వెదిర

రైతులకు న్యాయం చేయాలి



వాతావరణం అనుకూలించక ఈసారి పంట లు మంచిగా లేవు. ఎకరాకు 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఆశించాం. 20 క్వింటాళ్లు వచ్చేది గగనమే. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

– ఎడవెల్లి రవీందర్‌రెడ్డి, రైతు, గణేశ్‌నగర్

విద్యార్థులకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో ప్రిన్సిపాల్ సంపతి, విద్యార్థులు

తిమ్మాపూర్: మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల, పాఠశాలలో ప్రిన్సిపాల్ పైడిశెట్టి సంపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మైనారిటీ గురుకులాల సమన్వయ కర్త బి.అంబేడ్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈటల చొరవతో మెరుగైన చికిత్స

వీణవంక: మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన 35 మంది వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా వారిని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చొరవతో హైదరాబాద్‌లోని ఆర్వీఎం ఆసుపత్రికి తరలించామని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బొంగోని సదానందం గౌడ్ తెలిపారు. వారికి ఉచితంగా చికిత్స అందించామని వివరించారు. ఈ సందర్భంగా ఈటల, హుజూరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి, మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

నేటినుంచి అగ్నిమాపక వారోత్సవాలు

చొప్పదండి: వేసవిలో అగ్ని ప్రమాదాల నివారణకు చేపట్టే చర్యలు వివరించేందుకు అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం వారోత్సవాల పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, జి. రవీందర్, కె. శ్రవణ్‌కుమార్, గణేశ్, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: అగ్నిమాపకశాఖ వారోత్సవాల పోస్టర్‌ను ఫైర్ ఆఫీసర్లతో కలిసి మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆవిష్కరించారు. ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలుంటాయని, పట్టణ వ్యాపార, వాణిజ్య సముదాయాలు, గృహవాసులకు అగ్నిప్రమాదాల నివారణ, చేపట్టాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు నరేందర్, ఎం.శ్రీనివాస్, వాహన డ్రైవర్, ఆపరేటర్లు ప్రసాద్‌రెడ్డి, రవీందర్, హోంగార్డు సతీష్, కౌన్సిలర్లు గాజుల భాస్కర్, దయ్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న గుర్రం నీరజ



జమ్మికుంటలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు..

మానకొండూర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అగ్నిమాపక అధికారులు వారోత్సవాల వాల్ పోస్టర్, కరపత్రాలు, ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ లక్‌ష్మిరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నావాజ్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం



గంగాధర: మాట్లాడుతున్న కవిత



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్‌రావు

శంకరపట్నం: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని తహసీల్దార్ శ్రీనివాస్‌రావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బాల్యవివాహాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. బడీడు పిల్లలు చదువుకోవాలన్నారు. బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. వివాహ వయస్సు రాకుండా పెళ్లిళ్లు చేయొద్దని పూజారులు, పాస్టర్‌లకు సూచించారు. సమావేశంలో ఎంపీడీవో బషీరొద్దీన్, డీసీపీవో శాంత, పీవో తిరుపతి, రమేశ్, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

గంగాధర: మండలంలోని తాడిజెర్రి గ్రామంలో గురువారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశం సర్పంచ్ కనకమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఐసీపీఎస్ అధ్యక్షురాలు కవిత సమావేశానికి హాజరై మాట్లాడారు. బాల్య వివాహాలు చేయొద్దని, బాల కార్మిక నిర్మూలన, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో వీడీసీ చైర్మెన్ సురేందర్, అంగన్‌వాడీ టీచర్ శంకరమ్మ, ఎస్ఎంసీ చైర్మెన్ ఏగుర్ల మల్లేశ్వరి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పేదల కోసం సంక్షేమ పథకాలు

జమ్మికుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ టి.రాజేశ్వర్‌రావు అన్నారు. గురువారం మున్సిపల్ పరిధి అబాది జమ్మికుంటలో కంటి శిబిరాన్ని ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అనంతరం జమ్మికుంట వర్తక సంఘం అధ్యక్షుడు మహేశ్, కార్యదర్శి రాజ్‌కుమార్, కోశాధికారి శివశంకర్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా యూత్ అధ్యక్షుడు సతీశ్ చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ పరిధి మోత్కులగూడెం చౌరస్తాలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాట్లను పరిశీలించారు. కౌన్సిలర్లు శ్రీనివాస్, సుగుణ, నరేశ్, రమేష్, భిక్షపతి, వెంకటేశ్, వైద్యులు జవెరియా, సంధ్యారాణి, శంకర్‌రెడ్డి, అరుణ, రత్నాకర్, ఏఎన్ఎంలు వనజ, రమాదేవి, సీఎల్ఆర్‌పీ జ్యోతి, మంజుల, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



కంటివెలుగుశిబిరాన్ని ప్రారంభిస్తున్న సుష్మ

శంకరపట్నం: మండలంలోని మక్త గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సుష్మ ప్రారంభించారు. శిబిరాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రజిత, వైద్యురాలు కీర్తన, కార్యదర్శి వంశీ పాల్గొన్నారు.

పట్టుపరిశ్రమతో అధిక ఆదాయం



మాట్లాడుతున్న సహాయ సంచాలకులు

గంగాధర: పట్టుపరిశ్రమతో అధిక ఆదాయం పొందవచ్చని పట్టుపరిశ్రమ సహాయ సంచాలకులు సింహాచలం యతేందర్ సూచించారు. మండలంలోని తాడిజెర్రి గ్రామంలో పట్టు పరిశ్రమ ఏర్పాటుపై గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మొక్కల పెంపకానికి రూ.25 వేలు, షెడ్డు నిర్మాణానికి రెండు లక్షలు, స్టాండు నిర్మాణానికి రూ.10,670 సబ్సిడీ అందజేస్తామన్నారు. ఒక్కసారి మొక్కనాటితే 15 సంవత్సరాల వరకు పనిచేస్తుందని, సంవత్సరానికి 5 నుంచి 8 పంటలు తీయవచ్చన్నారు. సమావేశంలో సర్పంచ్ రామిడి కనుకమ్మ, వీడీసీ చైర్మన్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రిమినల్ కేసు నమోదుచేయాలి

గంగాధర: ఆత్మీయ సమ్మేళనాల పేరుతో అమాయకుల ప్రాణాలు తీస్తున్న బీఆర్ఎస్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి కొంకటి శేఖర్, నియోజకవర్గ అధ్యక్షుడు నల్లాల రాజేందర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో టపాసులు కాలుస్తుండగా గుడిసెలు దగ్ధం కావడంతో పాటు ముగ్గురు దుర్మరణం చెందారని, పార్టీ నాయకుల నిర్లక్ష్యం వల్లే జరిగిందన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో పేదలకు న్యాయం చేయలేక పోగా రాబోయే ఎన్నికల్లో ఓట్లు వేయించుకోవడానికి సమ్మేళనాలు, దావతుల పేరుతో ప్రజలను మోసం చేస్తుందన్నారు. అమాయక ప్రజలు ఆత్మీయ సమ్మేళనాలకు దూరంగా ఉండాలని సూచించారు.

అభివృద్ధిలో పాలు పంచుకోవాలి



మెమొంటోలు అందిస్తున్న ఎంపీపీ రవీందర్

చొప్పదండి: గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల్లో పంచాయతీ కార్యదర్శులు పాలు పంచుకోవాలని ఎంపీపీ చిలుక రవీందర్ కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, మండల పంచాయతీ అధికారి రాజగోపాల్, పంచాయతీ కార్యదర్శులు, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న తిరుపతి

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం గ్రంథాలయంలో గురువారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ బండారి స్వప్న భర్త బండారి తిరుపతి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ సుధీర్, సంపత్, ఉపాధ్యాయులు ఉన్నారు.

దహన సంస్కారాలకు ఆర్థికసాయం



నగదు అందిస్తున్న మామిడి అంజయ్య

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తి గ్రామానికి చెందిన యువకుడు అక్కల శ్రీనివాస్ (27)అనారోగ్యంతో గురువారం మృతిచెందాడు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ దహన సంస్కారాలకు రూ.పది వేల ఆర్థికసాయం ప్రకటించగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మృతుడి కుటుంబ సభ్యులకు నగదు అందించారు. బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అందె సుజాత, గ్రామశాఖ అధ్యక్షుడు ఎస్‌కె సిరాజ్‌పాషా, నాయకులు మొగిలి, పోచయ్య, మోహన్, రాయమల్లు, కుమారస్వామి, పర్శరాములు, చంద్రయ్య, లక్ష్మణ్, కొంరయ్య, లింగయ్య, సదానందం ఉన్నారు. మృతుడి తల్లి మల్లవ్వ సైతం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి

చిగురుమామిడి: మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వడం లేదని, గతంలో నిర్మించి బేస్‌మెంట్‌పై రేకులషెడ్డు నిర్మించుకోగా ఈనెల 9న గ్రామ పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేశాడని దళిత సంఘం నాయకుడు మాంకాళి కొంరయ్య ఆరోపించారు. గురువారం ఎంపీడీఓ ఎం. నర్సయ్యకు వినతిపత్రం అందించారు. గతంలోనే గ్రామ పంచాయతీ అనుమతులు పొందానని, మళ్లీ అనుమతి ఇవ్వాలని పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేశానని చెప్పారు. అక్రమంగా నిర్మించిన ఇల్లును తక్షణం తొలగించకుంటే కూల్చివేస్తామని పంచాయతీ పక్షాన నోటీసులు జారీ చేశారని, గ్రామంలో చాలా మంది ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్లు, ప్రహరీలు నిర్మించుకుంటే కార్యదర్శి, పాలకవర్గం పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే పక్కా ఇల్లు నిర్మించుకునేందుకు అడ్డంకులు సృష్టిస్తు కూల్చివేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, విచారణ జరిపి ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలని ఎంపీడీవో కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి


తిమ్మాపూర్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదేశాల మేరకు గురువారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా పోతురాజు దేవేందర్‌ను నియమించారు. నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వెంట నడవాలన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గ్రామశాఖ అధ్యక్షుడు దేవేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు దుండ్ర రాజయ్య, నాయకులు పాతుగంటి వీరెందర్, వెల్పుల మల్లయ్య,మాతంగి లక్ష్మణ్, నగునూరి బాబు,గాజ సాగర్,పాశం అశోక్ రెడ్డి,కేతిరెడ్డి తిరుపతి రెడ్డి,ఎడ్ల బుచ్చిరెడ్డి,బొర్ర రవి, మాతంగి అంజయ్య,గడ్డి రమేశ్ ఉన్నారు.



దేవేందర్‌ను సన్మానిస్తున్న నాయకులు

గ్రంథాలయం సందర్శన

జమ్మికుంట: పోటీ పరీక్షలకు నిరుద్యోగుల కోసం గ్రంథాలయంలో పుస్తకాలు అందుబాటులో ఉండేలా చూస్తామని జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాంశ్యామ్ అన్నారు. గురువారం పట్టణంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యేవారు ఉద్యోగాలు పొందాలని సూచించారు. పుస్తక పఠనంతో మేధస్సు పెరుగుతుందన్నారు. పలువురు సమస్యలను ఆయన దృష్టికి తీసుకరాగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సందర్శనలో గ్రంథాలయ పర్యవేక్షకురాలు విధుల్లో లేకపోవడం గమనార్హం. కార్యక్రమంలో శ్యామ్‌సుందర్, గజ్జల క్రాంతికుమార్, సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీరాం శ్యామ్

వెదిరలో పోలీసుల కళాజాత



రామడుగు: ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలని ఎస్సై అంజయ్య అన్నారు. మండలంలోని వెదిర చావడి వద్ద గురువారం రాత్రి పోలీసులు కళాజాత నిర్వహించారు. ఆట, పాటల ద్వారా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. పోలీసు కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

సెల్‌ఫోన్ అందజేత

జమ్మికుంట: మొబైల్ ట్రాక్ టెక్నాలజీ ద్వారా పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి జమ్మికుట టౌన్ సీఐ రమేశ్ గురువారం రాత్రి అందజేశారు. పట్టణానికి చెందిన రాచపల్లి వెంకటేశ్ నెల రోజుల క్రితం మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో ఫంక్షన్‌కు వెళ్లాడు. రూ.10వేల విలువ చేసే సెల్‌ఫోన్‌ను పొగోట్టుకున్నాడు. ఐఎంఈఐ నెంబర్ ఆధారం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు మొబైల్ ట్రాక్ టెక్నాలజీ ద్వారా సెల్‌ఫోన్‌ను గుర్తించి పట్టుకున్నారు. ఈసందర్భంగా రాజేందర్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు.

ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయానికి రంగు డబ్బాలు అందిస్తున్న అనిల్ గౌడ్

తిమ్మాపూర్: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తిమ్మాపూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేశ్ రూ.50 వేలు అందించారు. ఆలయానికి రంగు డబ్బాలు పంపించగా మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ కులసంఘం అధ్యక్షులు, సభ్యులకు అందజేశారు. సంఘం అధ్యక్షుడు మొండయ్య, కిషన్, శంకరయ్య, రాజమొగిలి, శ్రీనివాస్, బాలయ్య, సాయిలు, కిషోర్, సంపత్, శ్రీనివాస్, పోచమల్లు, జగదీష్, శేఖర్ పాల్గొన్నారు.